7-1-91 ఆంధ్రభూమి



# మాష్టారి గైర్హాజర్‌పై జనం బావురూ!

రాజవొమ్మంగి (న్యూస్‌ఫ్లాష్):

రాజవొమ్మంగి మండలం... మారుమూల గ్రామం... ముంజవరం... ఆసక్తిగా చదువుకుందామని వెళ్ళే విద్యార్థులకు టీచర్ ఓ అందని వాస్తవం... ఏరోజు చూసినా రికార్డుల్లో 'ప్రెజెంట్'... క్లాస్ రూమ్‌లో ఆబ్సెంట్... తమ పిల్లల చదువులేమైపోతాయోనంటూ ఆందోళన చెందిన గ్రామస్తులంతా రాజవొమ్మంగి చేరి మండలాభివృద్ధి అధికారికి తెలియజేయగా ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించారట. వేచిచూద్దాం లెమ్మని కొన్నాళ్లాగినా టీచర్‌ది ఇదే తంతట... ఈసారి ఓ ప్రదర్శనగా కదలి రాజవొమ్మంగి వెళ్ళేసరికి అక్కడ ఎం.డి.ఓ. నే లేరట. దాంతో విసుగెత్తిపోయిన జనం తమ నిరసనను బ్యానర్ రూపంలో ఎం.పి.పి. కార్యాలయం మొఖాన వేళ్లాడదీసి చక్కాపోయారట!